క్లుప్తంగా

ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన



నస్రుల్లాబాద్: మండలంలోని దుర్కిలో ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపుపై విద్యుత్ శాఖ అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. డీఈ కామేశ్వరావు మాట్లాడుతూ వినియోగదారులు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించే సదుపాయం ఉందన్నారు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా బిల్లులు చెల్లించుకోవచ్చు అన్నారు.
మద్నూర్: విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించుకోవచ్చని ట్రాన్స్‌కో అధికారులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో బుధవారం ఆన్‌లైన్‌లో బిల్లుల చెల్లింపులపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. అధికారులు యువరామ్, గజానన్, బస్వంత్, స్వామి, శ్రీనివాస్ ఉన్నారు.

డ్రోన్‌తో పురుగు మందు పిచికారిపై..



సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో వరి పరిశోధన స్థానం రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో డ్రోన్ సహాయంతో పురుగు మందుల పిచికారిపై అవగాహన కల్పించారు. సేవా స్ఫూర్తి ఫౌండేషన్, సింగిల్ విండో సమన్వయంతో పర్యవేక్షించారు. విండో చైర్మన్ సదాశివరెడ్డి, ఏఈవో శ్రీనివాస్ రెడ్డి, రైతులు నర్సింలు, నర్సారెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేశ్వర్, కొండల్ రెడ్డి, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలి



నాగిరెడ్డిపేట: గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక అభ్యున్నతికి వీవోఏలు కృషి చేయాలని ఏపీఎం జగదీశ్ సూచించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం పలుగ్రామాల వీవోఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేలా ఆదాయ మార్గాలను ఎంపిక చేసి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలను ఇప్పించాలన్నారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ వికాస్ షిండే, ఫీల్డ్ ఆఫీసర్ అభిజిత్, సీసీలు నారాయణ, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, దత్తు, రషీద్, సుజాత పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మతసామరస్యం



బాన్సువాడ రూరల్: దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని దేశాయిపేట్‌లో భవాని స్వాములకు గ్రామానికి చెందిన మాజీద్ బుధవారం భిక్ష ఏర్పాటు చేశాడు. అన్ని మతాలు సమానమేనని మాజీద్ అన్నారు.

బస్వన్నపల్లిలో వైద్య శిబిరం



రాజంపేట: ఎన్‌సీడీ ప్రోగ్రాంలో భాగంగా ఎర్ర పహాడ్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రాజంపేట మండలం బస్వన్నపల్లిలో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. డాక్టర్ రాజశేఖర్, ఆశావర్కర్లు రాజమణి, షమీమ్ పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు



మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయ హుండీలను బుధవారం అధికారులు లెక్కించారు. రూ.2.58 లక్షల నగదు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్ తెలిపారు. ఆలయ సిబ్బంది వేణు, కల్పన, అర్చకులు విజయ్, అరవింద్ పాల్గొన్నారు.



నిజాంసాగర్ మండలం మాగిలో భక్తుల పూజలు



సదాశివనగర్ మండలం ధర్మారావ్‌పేట్‌లో..



లింగంపేట మండలం అయిలాపూర్‌లో..

జగన్మాతా నమోస్తుతే..

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన జగన్మాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో కుంకుమ పూజలు, హోమం నిర్వహించారు. ఎల్లారెడ్డిలో అమ్మవారి మండపంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.



నిజాంసాగర్ మండలం సింగీతంలో దుర్గామాతకు మంగళహారతి ఇస్తున్న మహిళలు



ఎల్లారెడ్డి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కరెన్సీ నోట్లతో అలంకరణ



ఎల్లారెడ్డిలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



దేవునిపల్లిలో పూజలో పాల్గొన్న భవాని దీక్షాధారులు



శ్రీసిద్ధరామేశ్వరనగర్‌లో..



తాండూర్‌లో..



కామారెడ్డి తూర్పు హౌసింగ్‌బోర్డు కాలనీలో అన్నదానం

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



కంచర్లలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



లచ్చాపేటలో..

భిక్కనూరు: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు భయపడుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కంచర్లలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పథకాలను బీఆర్ఎస్ కాపి కొట్టినా ప్రజలు బీఆర్ఎస్ మేనిఫెస్టోను నమ్మడం లేదన్నారు. మద్ది చంద్రకాంత్‌రెడ్డి, బీంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సాయగౌడ్, శేఖర్, మహేందర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.
మాచారెడ్డి: మండలంలోని లచ్చాపేటలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తు.చ తప్పకుండా అమలు చేస్తామన్నారు. నౌసిలాల్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అస్లాం, బన్సిలాల్, సతీష్, తిరుపతి, లింగం, వెంకన్న, అంజాగౌడ్, శ్రీనివాస్, రఘుపతి, కమల్, రాజు ఉన్నారు.

సంక్షిప్తం

బాధ్యతల స్వీకరణ

బిచ్కుంద: బిచ్కుంద ఏడీఏగా అనిల్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏడీఏ నూతన్ కుమార్ నారాయణ్‌ఖేడ్‌కు బదిలీపై వెళ్లారు. మహిళా సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు ఆయనను బదిలీ చేశారు.

పరామర్శ

పిట్లం: మండలంలోని చిన్నకొడప్‌గల్ సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి తల్లి మంగళవారం మరణించారు. బుధవారం ఎమ్మెల్యే హన్మంత్ సింధే నారాయణరెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేర్చాలి

బాన్సువాడ రూరల్: బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతి ఇంటింటికి చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆ పార్టీ బోర్లం గ్రామ అధ్యక్షుడు గోపన్‌పల్లి సాయిలు అన్నారు. బుధవారం బోర్లంలో ముఖ్యనాయకులతో బూత్‌స్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాయకులు కమటాల శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, దేవేందర్‌రెడ్డి, మంద శ్రీనివాస్, సయ్యద్ జలీల్, మన్నె చిన్నసాయిలు, నాగభూషణం పాల్గొన్నారు.

నేడు కబడ్డీ టోర్నీ ప్రారంభం

నిజాంసాగర్: దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని నర్వలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి 24 టీంలు టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని నిర్వాహకులు మోత్కుల హరీశ్ గౌడ్ తెలిపారు. గెలుపొందిన జట్టుకు రూ.10 వేలు, రన్నర్ జట్టుకు రూ.5 వేలు బహుమతి అందిస్తామన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

పిట్లం: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అసిస్టెంట్ డీపీఎంవో రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. కుష్టు వ్యాధికి సంబంధించిన రికార్డులను, రిపోర్టులను పరిశీలించారు. కుష్టు వ్యాధి నిర్మూలనపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఏపీఎంవో జీవన్, వైద్యాధికారులు రోహిత్ కుమార్, శివకుమార్, హెచ్ఈవో భూమయ్య, పీహెచ్‌సీ అన్వరి బేగం పాల్గొన్నారు.
మద్నూర్: డోంగ్లీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కుష్టు వ్యాధిపై ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. కుష్టు వ్యాధి లక్షణాలను, చికిత్స, నివారణ చర్యలను పీహెచ్‌సీ సిబ్బందికి అవగాహన కల్పించారు.



డోంగ్లీలో మాట్లాడుతున్న వైద్యులు

ఎస్పీని కలిసిన టీఎన్‌జీవోస్



కామారెడ్డి అర్బన్: ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సింధుశర్మను బుధవారం టీఎన్‌జీవో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, బి సాయిలు, రాజేశ్వర్, శివకుమార్ పాల్గొన్నారు.

స్పీకర్‌కు మద్దతుగా తీర్మానం

బాన్సువాడ రూరల్: బాన్సువాడ నుంచి మరోసారి పోటీ చేయనున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి చందూర్ మండల కేంద్రానికి చెందిన కమ్మ, నాయిబ్రాహ్మణ కులసంఘాల ప్రతినిధులు మద్దతు పలికారు. బుధవారం కర్లం సాయిరెడ్డి ఆధ్వర్యంలో స్పీకర్ నివాసానికి వచ్చి కులసంఘం చేసిన తీర్మాన పత్రాలను అందజేశారు.



స్పీకర్ నివాసంలో తీర్మాన ప్రతిని అందిస్తున్న చందూర్ గ్రామస్తులు

సాదాసీదాగా మండల సమావేశం



లింగంపేటలో మాట్లాడుతున్న ఎంపీడీవో



నాగిరెడ్డిపేట డీటీని ప్రశ్నిస్తున్న సర్పంచ్‌లు

లింగంపేట: మండల సర్వ సభ్య సమావేశం బుధవారం నామమాత్రంగా కొనసాగింది. ఎంపీపీ గరీబున్నిసాబేగం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏడుగురు సర్పంచులు, నలుగురు ఎంపీటీసీలు, ఏడు శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఎలాంటి అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయలేదు. కొత్త పనులు గుర్తించలేదు. ఆయా శాఖ అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఉపాధి హామీలో మూడేళ్లుగా నర్సరీల్లో మొక్కలకు నీళ్లు పోసినా బిల్లులు ఎందుకు ఇవ్వడంలేదని ఏపీవోను సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బండి రాజయ్య ప్రశ్నించారు. ట్యాంకర్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. అలాగే లింగంపేటలో తాగునీటిని క్లోరినేషన్ చేయాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫతియొద్దిన్ సూచించారు. వైస్ఎంపీపీ విఠల్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో..
నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేటలో బుధవారం ఎంపీపీ రాజ్‌దాస్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి హాజరైన వ్యవసాయ, విద్య, ఇరిగేషన్, ఐకేపీ, ఐసీడీఎస్, విద్యుత్‌శాఖలతోపాటు మిషన్ భగీరథపై సభ్యులు చర్చించారు. కొందరు అధికారులు ప్రజాప్రతినిధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు మండిపడ్డారు. డెత్ సర్టిఫికెట్ కోసం తాము దరఖాస్తు చేసుకుంటే ఎందుకు ఇవ్వడంలేదని జలాల్‌పూర్ సర్పంచ్ కృష్ణ డీటీ రాందాస్‌ను ప్రశ్నించారు. దీంతోపాటు ఓబీసీ సర్టిఫికెట్లను జారీ చేయడంలోనూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తమ వద్ద ఎలాంటి సమాచారం లేకుండా డెత్ సర్టిఫికేట్ ఇవ్వలేమని డీటీ తెలిపారు. ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి

నాగిరెడ్డిపేట: గ్రామంలో ఇంటింటికి తిరిగి వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని బంజార గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. దీంతోపాటు గ్రామపంచాయతీ ద్వారా జరిపిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రసీదులను పరిశీలించారు. గ్రామంలోని ప్రతివార్డులో పారిశుధ్య పనులను చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శి మమత ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీవో శ్రీనివాస్





మద్నూర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, కామారెడ్డిలోని సాందీపని డిగ్రీ కళాశాలలో..



కామారెడ్డి వశిష్ట డిగ్రీ కళాశాలలో...

ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ..

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆయా గ్రామాల్లో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. జిల్లాలోని పలు కాలేజీల్లో బుధవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడారు. నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేటలోని సిద్ధార్థ జూనియర్ కాలేజీ, కామారెడ్డిలోని శ్రీ సాందీపని జూనియర్, డిగ్రీ, శ్రీ ఆర్యభట్ట, వశిష్ట డిగ్రీ కళాశాలల్లో, తాడ్వాయి, మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.



కామారెడ్డి శ్రీ ఆర్యభట్ట కళాశాలలో..



బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న విద్యార్థినులు



క్యాసంపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గోపాల్‌పేటలోని సిద్ధార్థ కాలేజీలో..

గంగి గోవుతో భిక్షాటన



భిక్కనూరు: పంటలు కోతకు వచ్చే సమయంలో గంగిరెద్దులను తీసుకుని కొందరూ తమ గ్రామాల్లోకి వచ్చి రైతుల వద్ద భిక్షాటన చేసేవారు. ప్రస్తుతం ఎద్దుల స్థానంలో ఆవులను తీసుకు వచ్చి భిక్షాటన చేస్తున్నారు. బుధవారం భిక్కనూరుకు గంగి ఆవుతో వచ్చిన సిరిసిల్ల ప్రాంతానికి చెందిన రాము అనే యువకుడిని 'సాక్షి' పలకరించగా ఎద్దుకు చాల డబ్బులు అవుతున్నాయని తమకు ఆదరణ కూడ తగ్గిందని చెప్పారు. ఆవుకే వేషం వేసి భిక్షాటన చేస్తున్నట్లు పేర్కొన్నాడు.

ఇందిరానగర్‌లో నీటి ఎద్దడి



ఎల్లారెడ్డి: పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో మహిళలు ఖాళీ బిందెలతో బుధవారం నిరసన తెలిపారు. కాలనీలో నాలుగు రోజుల నుంచి నీరు రాక ఇబ్బందిగా ఉందని వారు అన్నారు. నల్లాల నుంచి నీరు సన్నగా వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

సత్యంరెడ్డి మృతి తీరని లోటు



భిక్కనూరు: భిక్కనూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సత్యంరెడ్డి మృతి తీరని లోటని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ నయిమ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్ అన్నారు. బుధవారం భిక్కనూరులో నిర్వహించిన సత్యంరెడ్డి సంతాప సభలో వారు మాట్లాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎడ్ల రాజిరెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, బల్యాల సుదర్శన్, అందే దయాకర్‌రెడ్డి, కల్లూరి సిద్ధరాములు, నీల అంజయ్య పాల్గొన్నారు.